## పని చేస్తున్న ఇంట్లో చోరీకి పాల్పడ్డ డ్రైవర్

**-దొంగను రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**మేడ్చల్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త :** తిన్న ఇంటి వాసాలే లెక్కపెట్టి దొంగతనానికి పాల్పడి బంగారం దోచుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం బీఎస్ఎన్ఎల్‌లో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన సుధాకర్ గౌడవెల్లిలోని సాకెత్‌లో నివాసముంటున్నాడు. అతను తన అవసరాల నిమిత్తానికై బయటకు వెళ్లడానికి గానుగుండ్లపోచంపల్లి మహంకాలి కాలనీలో నివసించే గ్యార రమేష్ (44)ను తనకు డ్రైవర్‌తో పాటు తోటమాలిగా నియమించుకున్నాడు. కాగా ఈ నెల 6వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో రమేష్ ఇంటి తాళాలతో పాటు సీసీ కెమరాలను పగులగొట్టి ఇంట్లో దాచి ఉన్న రెండు బంగారు చైన్‌లు, రెండు బ్రాస్‌లెట్లు, ఒక రింగును దొంగిలించాడు. కాగా ఈ విషయంపై అనుమానించిన యజమాని మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏసీపీ వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు నిర్వహించి మిస్టరీని చేదించి, రమేష్‌ను అదుపులోకి తీసుకుని సుమారు 11 తులాల బంగారాన్ని స్వాదీనం చేసుకున్నారు. మంగళవారం సుదాకర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఎమ్మెల్యే రోహితన్నకు అడుగడుగున జన నీరాజనం

**-నలబై ఎండ్లలో కాని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపించా**

**-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**



కొండాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తాండూరు నియోజకవర్గంలో నలబై ఎండ్లలో కాని అభివృద్ధిని నాలుగేళ్ళలో చేసి చూపించానని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పల్లెపల్లెకు పైలెట్‌లో భాగంగా పెద్దేముల్ మండలంలోని చైతన్యనగర్, దుగ్గాపూర్, మారెపల్లితాండా, మన్‌సాన్‌పల్లి, ఎర్రగొండతాండా, మదనంతపూర్, కొండాపూర్, రెగొండి, రుక్మాపూర్, మంబాపూర్, కందనెల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే రోహతన్నకు అడుగడుగున జనాలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. గత పాలకులు జేబులు నింపుకోవడం తప్పా వారికి నియోజకవర్గ అభివృద్ధి పట్టలేదని విమర్శించారు. రైతులకు, మహిళలకు, యువతకు పెద్దపీట వేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఇంత తక్కువ కాలంలోనే ఇంత అభివృద్ధి చేసి చూపించానని, రాబోయే రోజులలో ప్రతి గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బిజెపి లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, ఆ పార్టీలను తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మరో సారి మీ అందరి ఆశీర్వాదంతో తాండూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి టి.అనురాధరమేష్, యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, పెద్దేముల్ ఎప్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, మండల యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు హైదర్, పాండు, శ్రావన్, పాష, రుక్కిబాయి, గోవర్ధన్, మోహన్‌రెడ్డి, చంద్రప్ప,శివలీల, నాయకులు రుక్మాపూర్ రమేష్, జితేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిబ్లి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ చుట్టూ బఫర్‌జోన్ ఉండదు

**-మంత్రి సబితారెడ్డి ప్రజలకు హామీ**
**-గిట్టనివారు చేస్తున్న కుట్ర, రైతుల త్యాగాలు మరువలేనివి**
**-ఎవ్వరికి అన్యాయం జరగనీయం మిగిలిన భూములు ఇప్పడే అమ్ముకోవద్దు**
**-ప్రజల అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ ధ్యేయం**



ముచ్చర్ల గ్రామంలో రైతులకు ఇంటి పట్టాల పంపిణీ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**కందుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మా సిటి చుట్టు బఫర్‌జోన్ ఉన్నదనేది వట్టి అపోహ మాత్రమేనని ప్రజలు అందోళన చెందాల్సి న భయపడాల్సి న అవసరం లేదని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమాలలోన జిల్లా పరిషత్ చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెరసంఘం కమ్యూనిటీహాలు భవననిర్మానానికి శంకుస్తాపన, హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఏర్పాటులో భూములు కోల్పోయిన వారికి ఇంటిస్తల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇంజమూరి రాంచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామస్తులను రైతులను ఉద్దేశించి మాట్లాడారు. హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి ఏర్పాటుకోసం భూములు త్యాగం చేసిన రైతుల త్యాగాలు మరువలేని ని వెలకట్టలేని వన్నారు. వారి త్యాగాల పునాదులపైన ఏర్పడుతున్న ఫార్మాసిటీ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం మరోహైటెక్‌సిటి కాబోతుందన్నారు. దాని వలన ఈ ప్రాంతం రాబోయే రోజులలో అభివృద్ధిలో దూసుకుపోతుందని యువతకు ఉపాది అవకాశాలు వస్తాయన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఎలాంటి సమస్యలు ఉండవని ఫార్మా పరిసరాలలో బఫర్‌జోన్ అనేవాదన కేవలం అపోహాలేనన్నారు. దానికి ప్రజలు బయాందోళన చెందాల్సి న పనిలేదన్నారు. గిట్టనివారు ప్రజలను బయాందోళనకు గురిచేయాలని చూస్తున్నారని భూవ్యాపారస్తులు దానికి అసరాగా చేసుకుని కుట్రలు చేస్తున్నారన్నారు. దానికి బయపడి మిగిలిన వారు భూములు అమ్ముకోవద్దని సూచించారు. భూనిర్వాసితులకు ఎవ్వరికి అన్యాయం జరుగదన్నారు. కోటగట్టు లో భూములు కోల్పోయిన వారికి ఇంటి స్తలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులకు ఇస్తున్న ఇంటి స్తలాలు సకలసౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్తలాలను సిఎం కేసిఅర్ పేదలకు చిరుకానుకగా ఇస్తునారన్నారు. ఇంటి స్తలాలు ఇచ్చే ప్రాంతంలో ఇప్పటికే అమేజాన్ కంపనీ ఏర్పాటు చేయడం జరిగతిందని త్వరలో మెడికల్ కాలేజీ అ ప్రాంతంలోనే ఏర్పాటు కానుందని యూనివర్సిటీ రానుందని పరిశోదనా కేంద్రం రానున్నదని అలాంటి ప్రాంతంలో కేసిర్ అందిస్తున్న ఈ కానుక వారి కుటుంబానికి జీవితంలో మరువలేని కానుకగా నిలుస్తుందన్నారు. ఈ రోజు ముచ్చర్ల గ్రామం అన్ని రంగాలలో అబివృద్ధి జరిగిందంటే ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీనాబివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలేన్నారు. ఈ గ్రామంలో సర్పంచ్ ముందుచూపుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారికి ప్రత్యేక అబినందనలు తెలియజేశారు. దానికి ప్రజల సహకారంద్వారానే అది సాద్యమని పేర్కొన్నారు. ఇంకా గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటి భవనం కావాలని కోరారని త్వరలో అది చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జెడ్పి చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి మాట్లాడుతు పరిశ్రమల ఏర్పాటు జరిగితేనే ఉపాది అవకాశాలు వస్తాయని విపక్షాలకు అది నచ్చడం లేదన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని వారికి అగడాలను తిప్పికొట్లాలని పిలుపు నిచ్చారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతం అంతుచిక్కని విదంగా అబివృద్ధిలో దూసుకు పోతుందని యువతకు ఉపాది అవకాశాలు పెరుగుతాయని ఫార్మా సిటి ఎర్పాటులో భూములు కోల్పోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని దానికి విద్యావంతులకు తగిన శిక్షన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిపాండు, జెడ్పిటిసి బి జంగారెడ్డి, ఎంఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, ఎంపిటిసి మల్లేష్, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు బిఅర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## యంనంపేట్ వాసికి సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 11, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన ఎం. సుశీలరామ్‌దాస్‌కు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన లక్షా రూపాయల చెక్కును మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అందజేసినట్లు ఆపార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు సీఎం రిలిఫ్ ఫండ్ ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, నాయకులు నర్రి కాశయ్య, గోవింద్ నాయక్ తదితరులున్నారు.



సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును లబ్దిదారుడికి అందజేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

## పాతపట్నం అభివృద్ధికి ప్రణాళికాబద్దంగా చర్యలు

**-కూరగాయల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



కూరగాయల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పాతపట్నం అభివృద్ధికి ప్రణాళికాబద్దంగా చర్యలు చేపడుతామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చెప్పారు. పాత పోలీస్ స్టేషన్ ప్రాంతంలో రూ.10లక్షల వ్యాయంతో నిర్మించతలపెట్టిన కూరగాయల షెడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం వెనుకవైపు బిడిఎల్,ఎన్ఎస్‌జి,ఆక్టోపస్,వైట్‌గోల్డ్ వస్త్ర పరిశ్రమ,కళ్యాణీ ఫైబర్ గ్రూప్ కంపెనీలు ఏర్పాటవుతున్నాయని చెప్పారు.రానున్న రెండు సంవత్సరాల్లో వీటిలో ఐదు వేలకు పైగ కుటుంబాలు కొత్తగా రానున్నాయని వీరంత ఆవసరాలకు ఇబ్రహీంపట్నంలోకి వస్తారని వివరించారు.దీనివల్ల పాతపట్నం వైపు వ్యాపారం కాళకళాడే పరిస్థితి వస్తుందని దీనికి అనుగుణంగా రోడ్ల నిర్మాణం చేపట్టవలసి ఉందని చెప్పారు.పాతపట్నం రోడ్డు అద్భుతంగా తీర్చిదిద్దామని నాగన్‌పల్లి,రాయపోల్ రోడ్ల విస్తరణ జరిగితే పాతపట్నం రూపురేఖలు మారుతాయన్నారు.పాత బస్టాండ్ వద్ద సబ్ రిజిస్టార్ కార్యాలయం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. పాతపట్నం అభివృద్ధికి కొందరి స్వార్థ రాజకీయాలు అడ్డంకిగా మారాయన్నారు. రూ.5 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేయనున్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి,మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ అకుల యాదగిరి,కమీషనర్ యూసుఫ్,సింగిల్‌విండో చైర్మెన్ సుదార్శన్ రెడ్డి,కౌన్సిలర్లు యాచారం సుజాతరవీందర్,మంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మిక సభ్యుల సభ్యత్వ నమోదుకు వృత్తి నైపుణ్య పరీక్షలు

**-జిల్లా మత్స్యశాఖ అధికారిణి బి.పూర్ణిమ**

**-క్షేత్రస్థాయిలో నమోదుకు పర్యటించిన వైనం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని వివిధ చెరువుల్లో మత్సకారులకు క్షేత్రస్థాయిలో వల వేయటం, ఈతకొట్టటాన్ని గుర్తించి మత్సకార సహకార సంఘంలో నూతన సభ్యత్వ నమోదు చేపట్టటం, నూతన సంఘాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా మత్సశాఖ అధికారిణి బి.పూర్ణిమ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని వివిధ చెరువులను సందర్శించి మత్సకార సహకార సంఘాల్లో నూతన సభ్యత్వం ఇవ్వటానికి ముందుగా చెరువుల్లో చేపలు పట్టటానికి వలవేయటం, ఈత కొట్టటం వంటి వాటిలో ప్రావీణ్యత గుర్తించి నూతన సభ్యత్వం ప్రక్రియ కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. నూతన సంఘాల ఏర్పాటు, నూతన సభ్యత్వాల నమోదు ప్రక్రియ జిల్లాలో రెండవ దశ కింద కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఫేజ్-2లో నాలుగు కొత్త సంఘాల ఏర్పాటు, 8సంఘాలలో నూతన సభ్యుల సభ్యత్వాల నమోదు ప్రక్రియలో భాగంగ వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. నూతన సంఘాలు చెంగిచెర్ల, అనంతారం, కండ్లకోయలలో 86మందికి సభ్యత్వాలను నమోదు చేయటం, ఇప్పటి వరకు రావల్‌కోల్, బాచుపల్లి, యాద్గార్‌పల్లి, ఘౌరంపేట్, గౌడవెల్లి, లక్ష్మాపూర్, కాప్రా, మేడ్చల్ మత్సకార పారిశ్రామిక సహకార సంఘాలలో 199మందికి నూతన సభ్యత్వ ఇవ్వటం జరిగిందని పూర్ణిమ వివరించారు. వల విసురుట, పాండ్రీవల లాగుట, ఈత కొట్టుట వివిధ వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె వివరించారు.



.మేడ్చల్ జిల్లాలోని చెరువులో మత్సకారులకు క్షేత్రస్థాయిలో వలవేయటం, ఈత పరీక్షలు నిర్వహించి సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టిన జిల్లా మత్స శాఖ అధికారి పూర్ణిమ, పాల్గొన్న సిబ్బంది, మత్సకారులు

## మహాత్మా జ్యోతిరావు పూలే నవతరానికి ఆదర్శప్రాయులు

**-జ్యోతిరావు పూలే జయంతి పాల్గొన్న కలెక్టర్లు**



కలెక్టరేట్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్,ప్రజాప్రతినిధులు



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వెసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ హరిష్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగ ఆయన చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న పలువురు అధికారులు

**వికారాబాద్ కలెక్టరేట్‌లో**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మంగళవారం వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి ఉత్సవాలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....సమాజాన్ని ఎదిరించి సా మాజిక రుగ్మతలను,మూఢనమ్మకాలు,బాల్య వివాహాల నిర్మూలన కోసం పాటుపడిన వ్యక్తి పూలే అని కొనియాడారు. ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ..కులమ మతం కన్నా గొప్ప గుణం కలిగి ఉండాలన్నారు.మహాత్మ జ్యోతిబా పూలే ప్రమ,ఆప్యాయతో పాటు గొప్ప భావజాలం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.అనంతరం బీసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... అసమానతలు,మూఢాచారాలను పాల దోలేందుకు పుట్టిన ధ్రువతార మహాత్మజ్యోతి బాపూలే అని అన్నారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ మాట్లాడుతూ...సత్యాన్ని అన్వేషించే దిశగా పూలే సత్య శోధన సమా జాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఉత్సవాల సం దర్భంగా తెలంగాణ సాంస్కృతి సారధి కళాకరులు మహనీ యులపై పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేష్,ఎంపిపి చంద్రకళ,పిఏసిఎస్ చైర్మెన్ ముత్యంరెడ్డి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,బీఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిబాపూలే రాష్ట్ర జయంతి ఉత్సవాల కమిటీ ఉపాధ్యక్షుడు సంగీతపు రాజలింగం, శ్రీనివాస్ ,బాలు యాదవ్,జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు జగదీష్,నర్సింలు,మున్సిపల్ కౌన్సిలర్ అనంతరెడ్డి,పద్మశాలి సంఘం నాయకులు బాలకృష్ణయ్య,రజక సంఘం నాయకులు రాములు,కురుమ సంఘం నాయకులు గోపాల్,గౌడ సంఘం నాయకులు మల్లిఖార్జున గౌడ్,దళిత బహుజన సంఘాల నాయకులు తిప్పని శంకర్,కృష్ణయ్య, దేవదాస్, బిల్లకంటి నర్సింలు,పెండ్యాల అనంతయ్య,ఆనందం,ముకుంద నాగేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఉపేందర్,గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ, జిల్లా అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు,పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ...**

**చేవెళ్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహిళ విద్యకు మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావు పూలేనని, యువత అయనను సూర్తిగా తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలువెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్ మాట్లాడుతూ .. దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, జ్యోతిరావు పూలే అచరించిన కార్యాచరణ మహోన్నతమైందన్నారు. కుల లింగ వివక్షకు తావులేకుండా విద్య సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయన్నారు. బాలికలకు మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారన్నారు.ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, బిసి సంక్షేమ అధికారి ఉదయభాస్కర్, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో....**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మహా గొప్పవని, విద్యా వ్యాప్తి కోసం, ప్రత్యేకంగ మహిళల చదువు కోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహాత్మాజ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.ఆడపిల్లల చదువు గురించి, మహిళలు కూడ చదువు కోవాలని చదువు వల్లనే సమాజంలో ఆడపిల్లలకు భరోసా ఉంటుందని భావించి ఆ రోజుల్లో స్త్రీ విద్య కోసం సేవలు అందించి కృషి చేశారని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన బాటలో నడిస్తే మన జీవితాలకు సంతృప్తి కలుగుతుందని అన్నారు. జీవిత ఆశయాలు నెరవేర్చటంలో పలువురు సహాయ పడే అవకాశం కల్గుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారిణి ఝూన్సీరాణి, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు వి.వెంకటనర్సయ్య, విశ్వకర్మ బ్రాహ్మణసంఘం అధ్యక్షులు బి.రమేశ్‌చారి, జిల్లా బిసి ప్రతినిధులు ఎన్.భాస్కర్, జిల్లా అధికారులు, బిసి సంక్షేమ వసతిగృహాల అధికారులు, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం సేకరించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బంది కలగకుండా యాసంగి వరి ధాన్యం పద్ధతి ప్రకారంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు సమన్వయ కమిటీ సమావేశము జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ ఎస్పీ మురళీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, డీఆర్‌డీఓ కృష్ణన్‌లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2022-23 యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఐకెపి, పిఏసియస్, డీసీఎంఎస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 125 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో కావలసిన సౌకర్యాలు వేయింగ్ మిషన్స్, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, మ్యాచర్ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, తదితర మౌలిక వసతులు ఈ నెలాఖ రు వరకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం యాసంగిలో వ్యవసాయ శాఖ అంచనా మేరకు 1.75 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం రావచ్చని తెలి పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతా లలో కాకుండా, ఎత్తయిన ప్రదేశాలలో వర్షపు నీరు నిలవ కుండా, రవాణాకు సౌకర్యవంతంగా ఉండే స్థలాలను చూ సుకోవాలన్నారు. రైతుల కోసం అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. 17 శాతం తేమ ఉన్నట్లయితే వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో బిల్లులను అప్లోడ్ చేయాలన్నారు. వరి ధాన్యం ఎక్కువగా ఉంటే ఇతర జిల్లాలకు తరలించేందుకు రవాణా కొరకు వాహనాలను ఏర్పా టు చేసుకోవాలని సూచించారు. వాహనాలు వచ్చిన తర్వాత సమయానికి లోడింగ్ చేయకుంటే సెంటర్ ద్వారా వెయిటింగ్ చార్జీలు అందించాలని, సమయానికి వెహికల్స్ రాకుంటే పెనాల్టీ వేస్తామని కలెక్టర్ ట్రాన్స్పోర్టలకు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతతో పనిచేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా గతంలో మాదిరిగానే చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని అన్నారు. వరి పంటకు మద్దతు ధర క్వింటాలుకు 2022-23 సంవత్స రానికి గాను గ్రేడ్ - ఏ రకానికి రూ. 2060, సాధారణ రకానికి రూ.2040 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, వ్య వసాయ శాఖ సహాయ సంచాలకులు స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, తూనికలు కొలతల శాఖ అధికారి అశోక్ రావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం : కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీగా, ప్రశాం తంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.పదవ తరగతి పరీక్షలు చివరి రోజైన మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అలాగే సంగం లక్ష్మీబాయి (ఎస్ఎల్‌బి) పాఠశాలల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను వికారాబాద్ తహసీల్దార్ వాహెద ఖాతూన్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు అన్ని సక్రమంగా జరగాలని అన్నారు.పరీక్షలని కాపియింగ్ లేకుండా క్వాలిటీగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులతో మాట్లాడుతూ...పరీక్షలు బాగా రాశారా..ఎంతమంది పాస్ అవుతారని అడిగారు..పరీక్షకు ఎంత మంది గైరాజరైనారని వారికి సంబంధించిన ప్రశ్నపత్రాలను సురక్షితంగా భద్రపరిచారా అని చీఫ్ సూపరింటెం డెంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు, సిబ్బంది,మరెవరు కూడా పరీక్ష కేంద్రంలోనికి సెల్‌ఫోన్స్ తీసుకురాకుండా చూడాలని ఆదేశించారు.

## ఫకీర్‌టెక్యాలో అక్రమ కట్టడాల కూల్చివేత

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రభుత్వభూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని నాయబ్ తహశీల్దార్ సిహెచ్. భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలోని సర్వేనంబర్ 1107లోని ప్రభుత్వభూమిలో వెలిసిన కట్టడాలను మంగళవారం రెవెన్యూ అధికారులు జేసీబీతో కూల్చివేశారు. నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, గిర్దావర్ అలేఖ్య, విఆర్ఏలు వెళ్లి అక్రమంగా నిర్మించిన రెండు ఇళ్లు, పది బెస్‌మీట్ కట్టడాలను కూల్చివేయించారు. ప్రభుత్వ అసైనీ, లావోణి పట్టా భూముల్లో ఏలాంటి కట్టడాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.

# పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం


శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,పాల్గొన్న తదితరులు


శామీర్‌పేటలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి సందర్భంగ నివాళులు అర్పించిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, పాల్గొన్న తదితరులు


రాజీవ్ గృహకల్ప కాలనీలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం మహిళా కార్యకర్తలు.

శామీర్‌పేట మండలంలో

**శామీర్‌పేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ సంపత్‌కుమార్, మండల ఏఇ వైశంపాయి, టైపిస్ట్ దేవి, ఉదయ్, పద్మ, సిబ్బంది గండయ్య, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

..శామీర్‌పేటలో..మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ జయంతి సందర్భంగ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపటానికి, అదే విధంగ విద్యావ్యాప్తి కోసం బాలికలు, మహిళలు కూడ చదువుకోవటానికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అమలు చేశారని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దీనిలో ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎండి నిస్సార్ అహ్మద్‌ఖాన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

..సమసమాజ స్థాపనకు కృషి చేసిన..జ్యోతిరావు పూలే సమసమాజ నిర్మాణం స్థాపన కోసం మహాత్మాజ్యోతిరావుపూలే కృషి చేశారని, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి, రచయిత జ్యోతిరావుపూలే అని పలువురు పేర్కొన్నారు. శామీర్‌పేటలోని కాలనీలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు ఉప్పలయ్య, అంగన్‌వాడి టీచర్ శకుంతల, నాయకులు మేడి బిక్షపతి, ఎన్.మహేందర్, ఎం.యాదగిరి, ఎం.సాయికుమార్, ఎం.విజేందర్, అశోక్, దాసు, రవి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

..శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను నిర్వహించి ఆయన చిత్రపటాలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోనూ కార్యాలయాల్లో, చౌరస్తాల వద్ద మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను నిర్వహించారు.

**పోచారం మున్సిపల్‌లో**

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** నవ సమాజ స్థాపన కొరకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలేయని సీపీఎం నాయకులు అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో జ్యోతిరావుపూలే 197 జయంతిని పురస్కరించుకుని సీపీఎం మహిళా కార్యకర్తలు మంగళ వారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అందరికీ విద్యను అందించాలని ఉద్యమించిన నాయకుడు జ్యోతిరావుపూలేయని అన్నారు. జ్యోతిరావుపూలే స్ఫూర్తితో సీపీఎం కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్. సబిత, కె. అలివేలు, అరుణ, జె.ప్రమీల, కె. అనసూయ, కె. శోభ, రాములమ్మ, మంజుల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మండలంలో**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** అణగారిన ప్రజల అభ్యున్నతికి ఎంగానో కృషి చేసిన జ్యోతిరావుపూలే ఆదర్శప్రాయుడని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే 196వ జయంతిని నిర్వహించారు. జ్యోతిరావుపూలే అడహాక్ కమిటీ కన్వీనర్ బర్ల దేవేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సమాజానికి జ్యోతిరావుపూలే అందించిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం బిజెపి నాయకులు పూలే చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కౌన్సిలర్లు బర్ల శశికళ, కడుపోల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, షేక్‌జహంగీర్, మేకల పద్మారావు, మాజీ సర్పంచ్ మెదబోయిన వెంకటేశ్, మైసమ్మగుట్ట మాజీ చైర్మన్ మామిండ్ల చిత్తారి యాదవ్, ఎంఆర్‌పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్, బర్ల దేవేందర్, నాయకులు బర్ల రాధాకృష్ణ, కేశవపట్నం అంజనేయులు, పల్లె మధుసూదన్‌గౌడ్, మెడబొయిన నరేశ్, ఎం.అరుణ్‌కుమార్, సత్యనారాయణ, డి.గోపాల్, నాగభూషణం, వెంకటేశ్, మన్నె నందు, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, రాజు, మున్నా,అమర్, రవీందర్, బాలయ్య, మల్లేశ్, సురేశ్, నర్సింహ్మా, గణేశ్, అంజనేయులు, వెంకటేశ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

..మున్సిపల్ కార్యాలయంలో...

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జ్యోతిరావుపూలే జయంతిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు పూలే చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ మేనేజర్ అంజిరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, సంగీత, శశికళ, మల్లేశ్, పద్మారావు, జహంగీర్, రవీందర్, కోఆప్షన్‌సభ్యులు శౌకత్‌మియా, సిబ్బంది పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి


గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో జ్యోతిరావు పూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

**మేడ్చల్ మండలంలో**

**మేడ్చల్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన విగ్రహనికి, చిప్రటానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సాయిపేట శ్రీనివాస్, బాల్‌రాజ్, పెంటయ్య, హేమంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు దేవేందర్, నాయకులు మోహన్‌రెడ్డి, యాదగిరి, సంజీవగౌడ్, జనార్ధన్‌రెడ్డి, రమేష్, మధుసూదన్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అన్ని దానాల్లో కన్నా నీటి దానం గొప్పది



**కీసర ఏప్రిల్11,ప్రభాతవార్త :**

అన్ని దానాల్లో కన్నా నిటి దానం మహాగొప్పదని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం మున్సిపల్ ఆఫీస్ , రాంపల్లి క్రాస్ రోడ్డు మరియు రాంపల్లి విలేజ్ మెయిన్‌రోడ్డు దగ్గర పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేలివేంద్రాన్ని కమిషన్ వాణిరెడ్డి,చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఎడాకాలాన్ని దృష్టి పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ,కో ఆప్షన్ సభ్యులు మెంబర్ ఆదాం షఫీ,మేనేజర్ చంద్రశేఖర్,రామ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా బీఆర్ఎస్ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ నియామకం



**కిసర ఏప్రిల్11,ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసును నియమించారు.మంగళవారం మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం ఆర్‌జీకె కాలనీ బండ్లగూడకు చెందిన నాగయపల్లి శ్రీనివాస్‌ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించి మర్రి రాజశేఖర్ రెడ్డి చేతలు మీదుగా నియమపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి నారాయణ ,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్,ఈఎస్ఐ బోర్డు మెంబర్ రమణారెడ్డి,కార్మిక విభాగం కార్యదర్శి ఓర్సు రాములు,పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం


.శామీర్‌పేట వైఎస్ఆర్ చౌరస్తా రాజీవ్‌రహదారి బస్టాప్ వద్ద చలివేంద్రంను ప్రారంభించిన శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి, పలువురు వార్డుసభ్యులు, నాయకులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్న దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని వైఎస్ఆర్ చౌరస్తా రాజీవ్‌రహదారి బస్టాప్ వద్ద చలివేంద్రం కేంద్రాన్ని శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి ప్రారంభించారు. మంగళవారం శామీర్‌పేట బస్టాప్ చౌరస్తా వద్ద గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం కేంద్రంను ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచు వి.బాలమణి పాల్గొని ప్రారంభించారు. వేసవి తాపంతో ప్రజల దాహర్తిని తీర్చటానికి త్రాగునీరు సౌకర్యం కల్పించటం జరిగిందని అన్నారు. రోజురోజుకు ఎండలు విపరీతంగ పెరుగుతున్నందున ప్రజలకు త్రాగునీరు సౌకర్యం కల్పించటానికి గ్రామపంచాయతీ నుంచి చలివేంద్రం కేంద్రంను ఏర్పాటు చేసినట్లు ప్రజలు సద్వినియోగిం చేసుకోవాలని గ్రామ సర్పంచు వి.బాలమణి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు వార్డుసభ్యులు డి.నవీన్, డి.శ్రీకాంత్‌గౌడ్, నాయకులు బి.రవి, మరి కొందరు యువకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిని అన్ని విధాల అభివృద్ధి పరుస్తాం

-మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి


మేడ్చల్ మున్సిపల్ 3వ వార్డులో అండర్‌గ్రౌడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త :**

మేడ్చల్ మున్సిపాలిటిని అన్ని విదాలు అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని 3వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేవరాజ్‌తో కలిసి చైర్మన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటిలోని వార్డుల వారిగా సమస్యలను గుర్తించి, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహరెడ్డి, మేడ్చల్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు పవన్ కుమార్, రవి కిరణ్, శివకుమార్, యాదగిరి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధినాటకానికి విరాళం


వీధినాటకంలో చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**దోమ.ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిదిలోని పెద్దతాండలోతాండ వాసులు భక్త సిరియాళ వీది నాటకం ప్రారంబించారు.తాండా వాసులు బిఎంఆర్ చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డిని నాటకం ప్రారంబోత్సవంకు రావాలని ఆహ్వానించారు.ఈ విషయంపై సోమవారం నాడు రాత్రి నాటకం ప్రదర్శన ప్రారంబోత్సవం చేశారు.నాటకం చక్కగా ఆడాలని అందరిని మెప్పించాలనినిర్వహికులకు తెలియజేశారు.నాటకం కోసం తన వంతు సహాయంగా 21 వేలు విరాళం అందజేశారు.మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామములో మంగళవారం నాడు ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.ఈ సందర్బముగ బిఎంఆర్ చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ముస్లింసోదరులు ఉపవాస దీక్షలు చేయగా మనోహర్‌రెడ్డి ఫలహారాలు అందించి దీక్షలు విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ్‌పల్లి సర్పంచ్ లక్ష్మణ్,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్ల యాదయ్యగౌడ్,బిఆర్ఎస్‌నాయకులు రాఘవేంద ర్‌రెడ్డి,బడెంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,ఉపసర్పంచ్ మల్లేశం,ఎంపిటిసి ఆంజనేయులు,శివకుమార్‌గౌడ్,మొగులయ్య,కృష్ణరెడ్డి,సలీం,లక్ష్మారెడ్డి,రూప్‌సింగ్,తాండా ప్రజలు పాల్గోన్నారు.

## జాతీయ పురస్కారం పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 11,(ప్రభాతవార్త):**

కూచిపూడిలో మహానంది జాతీయ పురస్కారం పొందిన కీర్తి ఉపాధ్యాయురాలును మండల పీఆర్‌టియుటిఎస్ సంఘం వారు సన్మాణం చేశారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫీర్జాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తు మహానంది జాతీయ పురస్కారం పొందిన కీర్తిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, జగన్, శ్రీనివాస్, వెంకట్‌రావు, లక్ష్మయ్య, నిర్మాళ, కృష్ణవేణి, ప్రకాశం, రాజ్‌కుమార్, యాదయ్య, సురేష్, నవీన్, వీరేష్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న పీఆర్‌టియు టీఎస్ సంఘం నాయకులు

# రావులపల్లిలో కన్నుల పండువగా భూలక్ష్మీదేవి జాతర ఉత్సవాలు

-ప్రత్యేక ఆకర్శణగా నిలిచిన యువకుల రెట్టపట్ల ఆటలు

-జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చెర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

**కొడంగల్,ఏప్రిల్ 11ప్రభాతవార్త**

మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో భూలక్ష్మీదేవి అమ్మవారి జాతర ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి.సాంప్రదాయ కళలకు పెట్టింది పేరు రావులపల్లి గ్రామం కావడంతో పాటు కర్నాటక సరిహద్దు గ్రామమైన రావులపల్లి గ్రామంలో జాతర ఉత్సవాలు కర్నాటక సాంప్రదాయబద్దంగా యువకుల రెట్టపట్ల ఆటలు ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి.స్వయంభుగా వెలిసిన భూలక్ష్మీదేవి జాతర ప్రతి సంవత్సంర రైతుల పంటలు చేతికి రాగానే ఈ జాతర ఉత్సవాలు కొనసాగుతాయి.జాతరలో రథోత్సవం ప్రత్యేకతను సంతరించుకోగా సోమవారం అర్ధరాత్రి వేళ అమ్మవారి రథోత్సవం భక్తుల కొలాహలం మద్య వైభవంగా కొనసాగింది.జాతరలో లంకాదహనం ఎంతగానో ఆకట్టుకుంది.జాతరలో ప్రత్యేక ఆకర్శణగా నిలిచే యువకుల రెట్టపట్ల ఆటలు రసవత్తరంగా కొనసాగాయి.రెట్టపట్ల ఆటలకు నియోజకవర్గంలోని రావులపల్లి,చంద్రకల్,కుప్పగిరి,మాటూరు,నీటూరులతో పాటు కర్నాటకలోని గుర్మిట్‌కల్,బిలకల్,కొలుకుందే,ముదేళి,కండ్రేపల్లి,రెబ్బన్‌పల్లి,అడికె తదితర ప్రాంతాల నుంచి యువకుల తరలివచ్చి రెట్టపట్ల ఆటల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా 10 తులాల వెండి కడియం,ద్వితీయ బహుమతిగా 5 తులాల వెండి కడియంను బహుకరించారు.జాతర ఉత్సవాలకు తరలివచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్త శరణ్‌భూపాల్‌రెడ్డి,సర్పంచ్ రమేష్‌రెడ్డిలు ఏర్పాట్లు చేయగా కొడంగల్ మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు.


జాతరకు తరలివచ్చిన భక్తులు

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ


సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

**కొత్తూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండల పరిధిలోని కాచిగూడ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయ నిర్మాణానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ భూమి పూజ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... గిరిజనులంతా భక్తితో కొలుచుకునే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ కారణజన్ముడని, లిపిలేని బంజారాల భాషను ఒక పద్దతిగా ఆయన మార్చడంతో పది కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైన ఒకే రకంగా మాట్లాడుకోగలుగుతున్నారని, స్థిర నివాసం లేకున్న తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారన్నారు. ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడుచుకుందని సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తు చేసుకున్నారు. సేవాలాల్ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకుడని, ప్రతి గిరిజన వ్యక్తి ఆయన బోధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, శేఖర్, సతీష్, బాలు నాయక్, సీతారంనాయక్, కిషన్ నాయక్, శంకర్‌నాయక్, దాస్‌నాయక్, శకంర్ నాయక్, డాక్యానాయక్, శ్రీనునాయక్, రఘునాయక్, లక్ష్మణ్‌నాయక్, సోమ్లానాయక్, సేవ్య నాయక్, రమేష్‌నాయక్, కుమార్‌నాయక్, రాములునాయక్, మేఘ్యనాయక్, సంతోష్‌నాయక్, శివశంకర్‌నాయక్, లింగంనాయక్, రమేష్‌నాయక్, భాస్కర్‌నాయక్, హర్యానాయక్, కిషన్‌నాయక్, నరేష్, రవినాయక్, సునీల్‌నాయక్, కోడిచర్ల చంద్‌రెడ్డి, యాదయ్య, శ్రీధర్, సుధాకర్, శివకుమార్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులకు అండగా ఉండాల్సిన సమయం ఇదీ

- వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం.

షాద్‌నగర్, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల అధికార పార్టీ వ్యవహరిస్తున్న తీరును కలిసి ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని, నిరుద్యోగులకు ప్రతి ఒక్కరం అండగా ఉండాల్సిన సమయం ఇదీ అని వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. నిరుద్యోగులకు అండగా నిలబడేందుకు వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ చేపట్టిన టి-సేవ్ ను ప్రతిపాదించారని, అందుకు అన్ని ప్రతిపక్ష పార్టీలు, సంఘాల నాయకులు మద్దతు తెలుపుతూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలోని వైఎస్సార్ టీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం టి-సేవ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగుల భవిష్యత్తు అంథకారమవుతుందని, ఇదేవిధంగా కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికార బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును వైఎస్సార్ టీపీ అధినేత్రి తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. మన జెండాలు వేరైనా ఒకే అజెండాగా పనిచేసి నిరుద్యోగులకు న్యాయం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శీలం శ్రీను, పట్టణ అధ్యక్షుడు దేవిడ్‌రాజు, వంశీ, ఫైజాన్, మండల అధ్యక్షులు నర్సింహా, భిక్షపతి, ప్రకాష్ చారి, రాము, సాయి, కొక్కురవి, మతిన్ తదితరులు పాల్గొన్నారు.



టి-సేవ్ లోగోను ఆవిష్కరిస్తున్న ఎం.డి.ఇబ్రహీం, పార్టీ నాయకులు

## గ్రామ సంఘం మహిళలు ఆన్‌లైన్ పేమెంట్ చేయాలి

-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రభాకర్



**మొయినాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** గ్రామాలోని గ్రామ సంఘం మహిళలు ఆన్‌లైన్ పేమెంట్‌లు చేయాలని, ఆన్‌లైన్ పేమోంట్‌తో అవకతవకలను తగ్గించి, దుబార కర్చులు మిగులుతాయని ఆయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రభాకర్ అన్నారు, మంగళవారం మండలంలోని కనక మామిడి గ్రామంలో గ్రామ సంఘం కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత కార్యాక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యాక్రమానికి హజరైన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రభాకర్ ద్వాక్ర సంఘం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలోని సంఘాల సభ్యులకు ఎలాంటి ఆర్థిక అవకతవకలు జరగకుండా ఉండాలంటే ప్రతి సభ్యురాలు వారు చెల్లించిన రుసుములను ఎప్పటికప్పుడు తెలుసుకొవాలన్నారు, దానితోపాటు, అందరు సభ్యులు గూగుల్ పే, ఫోన్ పే లు లేదా, ఇతర యూపిఐ ల ద్వార పేమెంట్ చేయాలన్నారు, ఆన్‌లైన్ పేమెంట్ చేయడం ద్వార ఎలాంటి పోరపాట్లు జరగవని అన్నారు, మరియు డిజిటల్ ద్వార నగదు చెల్లించినట్లైతే రిజర్వు బ్యాంక్ తయారు చేసిన ఆప్‌ల ద్వార దుబార కర్చులు తగ్గించిన వారిమౌతానమి అన్నారు, అందరి సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగితే ఇతర కర్చులు తగ్గించుకోవచ్చని గుర్తుచేశారు, ఇతరులు చేసే మోసాల పట్ల జాగ్రత్తగా ఉంటామని అన్నారు, పిఎం.జెబివై, పిఎం, ఎస్‌వైబి లో అందరిని నమోదుచేయించాలని, చెప్పారు, మొయినాబాద్ మండలం లో 60 కోట్ల ఋణాలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవ్వడం జరిగిందని, మండలంలోని తీసుకున్న రుణాలను సకాలంటో చెల్లిస్తున్నారని తెలిపారు, సభ్యులకు అవగాహన కల్పించేందుకు సమావేశాలు సుస్తక నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సిబ్బందికి తెలిపారు, ఈ కార్యక్రమంలో డిపిఎం, బాల్‌రాజ్, గ్రామ సర్పంచ్ పి.జనార్దన్ రెడ్డి, భ్యాంక్, ఫీల్డ్ ఆఫీసర్, భవాణి, ఎపిం, రవిందర్ సిసి జంగయ్య, అధ్యక్షురాలు, రేణుక, జ్యోతి, వాణి, అరుణ మ్యానేజర్, సంఘాల సభ్యురాలు తధితరులు పాల్గోన్నారు,

### ప్రజలకు మెరుగైన కరెంట్ సరఫరా అందించేందుకు కృషి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డు పరిధిలోని బైపాస్ రహదారి పక్కన రాఘవేంద్రనగర్‌లో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, విద్యుత్ ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొబ్బరికాయలు కొట్టి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. రాఘవేంద్రనగర్ కాలనీలో లోఓల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్‌పిడిసీఎల్ అధికారుల సహకారంతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, శశికళ, పద్మారావు, జహంగీర్, రవీందర్, ఏఇ సతీష్‌కుమార్, మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, నాయకులు రాధాకృష్ణ, రాజు, నందగోపాల్, మల్లేశ్, రఫీక్, ప్రవీణ్‌గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా సర్వేనంబర్ 309, 311 లోని రాఘవేంద్రనగర్‌లో 25 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అవసరమైన భూగర్భడ్రైనేజీ, రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు మల్లేశ్, సత్యనారాయణ, శ్రీశైలం, భాస్కర్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కొప్పు సుకన్య భాషా

**యాచారం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాషా అన్నారు. మండల మహిళా సమాఖ్య కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళలు చాలా శక్తివంతులని, వారు ప్రస్తుతం అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. అదే విధంగా మండలంలో మహిళా గ్రూప్‌లో ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సతీష్, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదలో సోలీపూర్ మాజీ వార్డు సభ్యుడు మృతి

**షాద్‌నగర్, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగపాగ జంగయ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. సోలీపూర్ గ్రామం నుంచి షాద్‌నగర్ పట్టణానికి తన బైక్ పై వస్తుండగా కర్నూల్ ప్రాంతానికి చెందిన కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో జంగయ్య అక్కడికక్కడే మృతి చెందారు. జంగయ్య మృతి సమాచారం తెలుసుకున్న సోలీపూర్ కౌన్సిలర్ కృష్ణవేణి, మాజీ సర్పంచి శ్రీశైలం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వీరాంజనేయులుగౌడ్, మాజీ ఎంపీపీ మనికొండ రంగయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్‌గౌడ్, విద్యార్థి సంఘం నేత జాంగారి రవి, సింగపాగ అనీల్‌కుమార్, సింగపాగ జంగయ్య తదితరులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని జంగయ్య మృతదేహానికి నివాళులర్పించారు.

**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, C.C.C. AT : HYDERABAD**
**I.A. No. 589 of 2023**
**IN**
**ASSR No. 2466 of 2023**

Between:
**Mohammed Abdul Quddus**
...**Petitioner/Appellant**
AND
**K.Y. Balaiah & Others**
...**Respondents/Respondents**

To,
1. **K.Y. Baliah** S/o Late K. Sathaiah, aged about 66 years, Occ: Retd. Employee, R/o H.No. 16-2-147/9, Anand Nagar, Opp: Ramu Hospital, Malakpet, Hyderabad.
2. **K. Srinivas** S/o Late K. Sathaiah, aged about 57 years, Occ; Retd. Employee, R/o H.No.25-94, Badwagpet, Sita Homes Phase-3, Saroor Nagar, Ranga Reddy.

...**Respondents No.1 & 2**

The above named Petitioner/ Appellant filed the above appeal by challenging the Judgement & Decree passed by the Hon'ble VII Sr. Civil Judge, City Civil Court vide O.S.No.623/2021 along with condone Delay Petition Vide I.A. No. 589/2023 as such the above named respondents may appear before the Hon'ble Court on 20.04.2023 at 10.30 am either in person or through pleader, otherwise the matter will be decide according to law.

//By Order of Court//

**Sd/- MRZA SULEMAN BAIG**
**Advocate**
Offce: Shop No.11, Sagar Plaza Complex, Abids to Koti Main Road, Abids, Hyderabad-500001.
**Cell: 9440732060**

వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **BEGARI VENKATAIAH (old name)** s/o begari yadaiah r/o house no 4-55 chevella villlage & mandal rangareddy dist T.S. changed my name as **BEGARI VEENKATESH** (new name).

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పేదల జీవితాల్లో చిరు దీపం కంటి వెలుగు

**- జడ్పివైస్ చైర్మన్ ఈటి గణేష్**



మోత్కులగూడలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,తదితరులు

**నందిగామ ఏప్రిల్11,ప్రభాతవార్త :** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని,ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.మంగళవారం నందిగామ మండలం మోత్కుల గూడ గ్రామంలో సర్పంచ్ వానరాసి ఎల్లమ్మ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని,అభివృద్ధి- సంక్షేమ పథకాలతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్,ఎంపిటిసి కాట్న లత,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జెట్ట రమేష్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం**

**తలకొండపల్లి ఏప్రిల్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను రావాలని పలువురు కలసి ఆహ్వానపత్రిక అందజేశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ మిద్దెల శ్యామ్‌సుందర్ రెడ్డి,విగ్రహావిష్కరణ అధ్యక్షుడు కాకి కృష్ణ,నాయకులు లక్ష్మయ్య,మీసాల మహేష్,తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఆపద్భాందవు లాంటిది

**- నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు**



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎంపి రాములు

**తలకొండపల్లి ఏప్రిల్11,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద ప్రజలకు ఆపద్బాందవు లాంటిదని నాగర్ కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు పేర్కొన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని స్వగృహంలో తలకొండపల్లి మండల గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ సువర్ణ,వేణుగోపాలరావుకు మంజూరైన 61వేల 500ల రూపాయల చెక్కును ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎంపి పోతుగంటి రాములు మాట్లాడుతూ...రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా ఎంతోమంది పేద ప్రజలకు సిఎంఆర్ఎఫ్ కింద ఆదుకుంటున్నామని,కెసిఆర్ చొరవతో పేద ప్రజలకు ఆసుపత్రి ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా ఆదుకోవడం అభినందనీయమన్నారు.ప్రమాదవశాత్తు,ఇతర వ్యాధుల బారిన పడి లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్న పేద ప్రజలకు సిఎం సహాయనిధి ద్వారా ఉపశమనం కలుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతుగంటి భరత్ ప్రసాద్,తలకొండపల్లి బీఆర్

## వైఎస్ఆర్‌టీపిలో చేరిన యువకులు

**తలకొండపల్లి ఏప్రిల్11,ప్రభాతవార్త :** నిరుద్యోగలు గొంతుకై నిరంతరం కృషి చేస్తున్న షర్మిల నాయకత్వంలో పనిచేయడానికి అర్జున్ రెడ్డి సమక్షంలో బిజెపిని విడి వైఎస్ఆర్‌టీపిలో పలువురు యువకులు చేరారు.అదే విధంగా షర్మిల నిరుద్యోగుల పక్షాన నిలబడడానికి ఏర్పార్చినటువంటి టి సెవాలోగోని ఆవిష్కరించారు.పార్టీలో చేరినవారు శ్రాధర్ ,చరణ్ కుమార్,నరేష్,మహేష్,సంతోష్,హారి,ఎస్.నరేష్,బిక్ష,లక్ష్మణ్,రాజు,పిరా ,రామ్,ఎం.రామ్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కడ్తాల్ మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



వైద్య సిబ్బంది సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :** ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలందించాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల ద్వార రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, సోలీపూర్ మాజీ సర్పంచి శ్రీశైలంగౌడ్, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్ కాలే యాదయ్యకే

**-విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు**

**-చేవెళ్ల పట్టణ బిఆర్ఎస్ నాయకుడు పొట్ట దయాకర్**

**చేవెళ్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్‌ను మళ్లీ ఏమ్మెల్యే కాలే యాదయ్యకే వస్తుందని, అత్యధిక మెజార్టితో ఘన విజయం సాధించి మంత్రిగా భాద్యతలు కూడ తీసుకుంటారని చేవెళ్ల పట్టణ బిఆర్ఎస్ నాయకుడు పొట్ట దయాకర్ దీమా వ్యక్తం చేశారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరులతో చేవెళ్ల పట్టణ బిఆర్ఎస్ నాయకుడు పొట్ట దయాకర్ మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం నుండి గత రెండు పర్యాలయాలు గా ఏమ్మెల్యేగా విజయం సాధించి అభివృద్ధి ద్యేయంగా పాటుపడుతన్నారన్నారు. చేవెళ్లను అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్న ఏమ్మెల్యే కాలే యాదయ్యకు చేవెళ్ల జనం మళ్లీ మూడవ సారి కూడ పట్టం కట్టనున్నారన్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని, చేవెళ్ల నియోజకవర్గం నుండి మూడవ సారి కాలే యాదయ్య విజయం సాధించి మంత్రిగా భాద్యతలు తీసుకుంటారని దీమా వ్యక్తం చేశారు.చేవెళ్ల నియోజవర్గంలో ఏమ్మెల్యే కాలే యాదయ్య గెలుపును ఏ శక్తి అపలేదని, అయన చేసిన మంచి పనులే అయనను గెలిపిస్తాయన్నారు.



నందిగామలో పూలేకు నివాళులర్పిస్తున్న జడ్పివైస్ చైర్మన్,సర్పంచ్,తదితరులు



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,తదితరులు



జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు.



జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



చేవెళ్ళ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వెసి నివాళులర్పిస్తున్న చేవెళ్ళ సర్పంచ్ బండారు శైలజ



చేవెళ్ల మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహనికి పూల మాలలు వెసి ఘనంగా నివాళులర్పించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య (చేవెళ్ల - ప్రభాతవార్త)



ఆమనగల్లు ఐక్యత కార్యాలయంలో పూలేకు నివాళులు అర్పిస్తున్న సుంకిరెడ్డి కృష్ణారెడ్డి



నివాళులు అర్పిస్తున్న పూలే అంబేద్కర్ జ్ఞాన జాతర ప్రతినిధులు, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్



పూలే చిత్రపటానికి నివాళులర్పిసు_్న భీంభరత్, గ్రామస్థులు



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నాయకులు



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలోని పూలే విగ్రహానికి మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కానుగుల మహేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భర్తాకి రాజు,కట్ట గణేష్,జంగయ్య,కృష్ణ,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయం

**నందిగామ మండలంలో**

**నందిగామ ఏప్రిల్11,ప్రభాతవార్త :** వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సంఘం సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,సర్పంచ్ జిల్లెల వెంకటేష్ రెడ్డిలు అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన నందిగామలో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కుల వివక్షపై పోరాడిన మహాయోధుడని,ఆ మహానియుని అడుగు జాడలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ మెక్కోండ కుమార్ గౌడ్,నాయకులు తుప్పుడు నర్సింహ్మా,నెరెళ్ల బాల్ రెడ్డి,బుగ్గ నర్సింహ్మా,పాండు,శివ్వగల్ల జంగయ్య,ఎండి రియాజ్,కోర్న గోపాల్,జాంగారి రాములు,సంజు కుమ్మరి,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో ...**

**తలకొండపల్లి ఏప్రిల్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళురల్పించి ఆయన సేవలను కొనియడారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్,ఎంపిటిసి మల్లికేడి అంబాజీ గ్రామ ఉప సర్పంచ్ అజీజ్,మాజీ ఎంపిటిసి జి.శ్రీనివాస్ మూర్తి మాజీ ఉప సర్పంచ్ బోయ నర్సింహులు,విష్ణవర్ధన్ యాదవ్,నాయకులు,చర్ల వెంకట్ రెడ్డి,పొద్దూటూరి అశోక్ గుప్తా,వద్దే రాజు,బీముడు,తదితరులు పాల్గొన్నారు

**తలకొండపల్లి :** మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య, పాండు,యాదయ్య,విజయ,రమేష్,ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు కృష్ణ,కిరణ్ పూలే,రాజు,కుమార్,బీఆర్ఎస్ నాయకులు,చందు,తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో...**

**షాద్‌నగర్, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :** దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్తగా, సామాజిక వేత్తగా మహాత్మ జ్యోతిరావు పూలే ఎందరో జీవితాలకు ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మహాత్మజ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబల్‌నాయక్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం దక్షణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దూరి ఆశోక్ గౌడ్, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పినపాక ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, లింగారం పెంటయ్య, లక్ష్మణ్‌నాయక్, హన్య నాయక్, గుర్రంపల్లి కృష్ణయ్య, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, యుగంధర్, జాంగారి రవి, బాలునాయక్, నంద కిషోర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్ టీపీ పార్టీ ఆధ్వర్యంలో :** వైఎస్సార్ టీపీ పార్టీ షాద్‌నగర్ నియోకజవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే 197వ జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శీలం శ్రీను, వంశీ, ఫైజర్, మండల అద్యక్షుడు నరసింహా, బిక్షపతి, ప్రకాస్, రాము, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

**కడెంపల్లి శ్రీను ఆధ్వర్యంలో :** మహాత్మ జ్యోతిరావుపూలే జయంతినిపురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావు పూలె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలుర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దూరి ఆశోక్‌గౌడ్, ఎస్సీసెల్ చైర్మన్ కరోళ్ల సురేందర్, సీనియర్ నాయకులు నర్సింహులు, బిఎస్ సుదీర్, శ్రీకాంత్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మధు, యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు వీరమోని శ్రీను, మోర జనార్థన్‌రెడ్డి, రమేష్, రమణ, సురేందర్, పరంధాములు, విట్టల్‌చారి, బాబు తదితరులు పాల్గొన్నారు.

**జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ఆధ్వర్యంలో :** కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే జయంతి పురస్కరించుకొని కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, కేశంపేట సర్పంచి తలసాని వెంకట్‌రెడ్డి, ఏపీఎం భగవంతు, శ్రావణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల మండలంలో**

**చేవెళ్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహుజన తత్వవేత్త మహత్మజ్యోతిరావు పూలే జీవితం అదర్శంగా తీసుకోవాలని చేవెళ్ళ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ళ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వెసిన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడి, మాజీ సర్పంచుల సంఘం అద్యక్షుడు మధుసూదన్‌గుప్తా, ఉప సర్పంచ్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి,పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు గజ్జల యాదగిరి, బండారి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్‌గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది నరేందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, ఏప్రిల్11, ప్రభాతవార్త:** అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూళన, మహిళోద్దరణకు విశేషంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం, ఆశయాలు భావి తరాలకు ఆదర్శంగా నిలిచిందని ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి పురష్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డితో కలిసి కృష్ణారెడ్డి మహాత్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు, మల్లేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

**అంబేడ్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో.....**

మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను పూలే అంబేడ్కర్ జ్ఞాన జాతర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని డా,బిఆర్, అంబేడ్కర్ విగ్రహం ఎదుట పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా పూలే జీవితాశయం ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ జ్ఞాన జాతర కోఆర్డినేటర్ సుధాకర్, కొప్పుయాదయ్య, దుద్దు ఆంజనేయులు, శేఖర్ కృష్ణ, వంకేశ్వరం భీమయ్య, తాండ్ర రాములు,కంబాలపల్లి రమేశ్, కంబాలపల్లి అల్లాజీ, జంతుక కిరణ్, జంతుక శంకర్, కొప్పు విజేందర్, కడమంచి రాము, వెంకటాపురం శివ, గిరి, మహేందర్, గుద్దేటి మహేశ్ తదితరులు ఉన్నారు.

**షాబాద్ మండలంలో ..**

**షాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు తెలిపారు. మంగళవారం జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాజికతత్వవేత్త బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఎంపీటీసీ చెన్నయ్య, బీసీసేనా జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, షాబాద్ సర్పంచ్ సుబ్రహ్మణేశ్వరిరవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జడల రాజేందర్‌గౌడ్, జేఏసీ నాయకులు దేశమొళ్ల ఆంజనేయులు, ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు, చంద్రశేఖర్, కురుమ సంఘం మండల అధ్యక్షులు పాండు, ఉపాధ్యక్షులు క్యామనారాయణ, మండల మాజీ ఉపాధ్యక్షులు కుమార్, కుల సంఘాల నాయకులు శ్రీశైలం, చందు తదితరులు ఉన్నారు.

**బొబ్బిలిగామలో :** నవయుగ వైతాళికుడు,సంఘసంస్కర్త, సామాజికతత్వవేత్త, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలేని ఆధర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భీంభరత్ తెలిపారు. మంగళవారం జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండల పరిధిలోని బొబ్బిలిగామలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేష్, గ్రామస్థులు అంజయ్య ఉన్నారు.

**శంషాబాద్ మండలంలో :**

**శంషాబాద్ ఏప్రిల్11,ప్రభాతవార్త :** మహనీయుడు సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన బాపు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనకు నివాళులర్పించారు.రాజేంద్రనగర్‌లోని ఆయన నిలువెత్తు విగ్రహానికి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరమోని మల్లేష్ ముదిరాజ్ ,యాటకారి సిద్దేశ్వర ముదిరాజ్,మేకల వెంకటేష్ ముదిరాజ్ ,శంషాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసి వారి జీవితాల్లో మార్పు కారణమైన పూలే పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు.సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అభ్యుదయ వాది పూలే అని కొయాడారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** సమాన హక్కులు తేవడంతో ఎనలేని కృషి చేసిన సమతావాది మన మహాత్మా జ్యోతిభాపూలె 197వ జయంతి సందర్భంగా కడ్తాల్ పట్టణ కేంద్రంలో మంగళవారం కడ్తాల్ మండల బిసి సంక్షేమ సంఘం వివేకానంద యూత్, తెలంగాణ ఐక్యవేదిక, బిసి నాయకుల ఆధ్వర్యంలో తన ఆశయాలను కొనసాగించాలని మహాత్మా జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిసి



చేవెళ్ల మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వెసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నాయకుడు కంజర్ల ప్రకాష్, ఓబిసి నాయకుడు వెంకటేష్, మండల శాఖ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి,ఉపాధ్యక్షుడు జంగారెడ్డి,నాయకులు శ్రీనివాస్, వెంకటేరెడ్డి, కుంచం శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, శర్వలింగం, పత్తి సత్యానారాయణ, బండారి శేఖర్‌రెడ్డి, క్రిష్ణామోహన్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, ఆలూరు క్రిష్ణా, గోపాల్, మల్‌రెడ్డి, చాకలి మల్లేష్, చాకలి శ్రీనివాస్, జయసింహారెడ్డి, వడ్డె గణేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. (చేవెళ్ల - ప్రభాతవార్త)

సంఘం రాష్ట్ర నాయకులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల్ మండల జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్,కడ్తాల్ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి,బిసి సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్, తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోల్ల రాఘవేందర్, యాట నరసింహ ముదిరాజ్, ఉపసర్పంచ్‌లు కడారి రామకృష్ణ, అనిల్‌యాదవ్, కడ్తాల్ అభినవపూలే చందోజీ, కో ఆప్షన్ మెంబర్ జహంగీర్ బాబా, వార్డు సభ్యులు కేశని మహేష్, దోనదుల మహేష్, రామంద్రయ్య, బిక్షపతి, మల్లయ్య, కడ్తాల్ మండల నాయకులు, జోగు వీరయ్య, హనుమానాయక్, భాస్కర్‌రెడ్డి, మాధవులు,జహంగీర్ అలీ, లాయక్‌అలీ, సిద్దిగారి దాసు, బీచ్య, ఎల్ఎన్ లక్ష్మయ్య,తిరుమలేశ్వర్,మూఢరవి, దేవేందర్‌గౌడ్, అంజి, సురేష్ గోరెటి యాదయ్య, రాజేష్, క్యామ రాజేందర్ పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో**

**కందుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహనీయుల ఆశయాల సాధనకై కృషిచేయడం ద్వారానే వారికి అసలైన నివాలులు అర్పించినట్లవుతుందని సమాజ హితంకోసం వారిత్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నేటిసమాజం ముందుకు సాగాలని మండల ముదిరాజ్ సంఘం యువజన విభాగం అధ్యక్షులు కొర్వి సురేందర్ ముదిరాజ్ పేర్కొన్నా రు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అంజయ్య ముదిరాజ్, మత్స్య కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ మండల పాజీ అధ్యక్షులు చెన్నకేశవ్, మన్నె సురేందర్, నాగేష్, మదన్మోహన్, ఈశ్వర్, మాజీ ఎంపిటిసి వెకంటయ్య, కృష్ణ, యాదయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 11,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. అలాగె బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. అలాగె మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ తదితర గ్రామాల్లో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియంత పాలనను తరిమికొట్టడానికి మరో ఉద్యమం మొదలవుతుంది : వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :** పోరాడి సాధించుకున్న తెలంగాణను నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నాడని, రాష్ట్రంలో ఒక నియంత పాలన కొనసాగుతుందని, ఈ అప్రజాస్వామిక పాలనను తరిమి కొట్టడానిరి రాబోయే రోజుల్లో మరో ఉద్యమం మొదలుకాబోతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కారించుకొని షాద్‌నగర్ పట్టణంలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరై పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మ పూలే గొప్ప సంఘ సంస్కర్తగా, విద్యావేత్తగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించారని ఆయన ఆశయ సాధన కోసం నేడు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.నేడు మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆయన మండి పడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర నిరాశతో ఉన్నారని, దుర్మార్గమైన ప్రభుత్వాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో నియంతృత్వ ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొట్టడానికి కార్యచరణ మొదలవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఐఎన్‌టీయూసీ రఘు, యూత్ కాంగ్రెస్ నాయకుడు అందెమోహన్, ఖాదీర్, సీనియర్ నాయకుడు శ్రీకాంత్, బాదేపల్లి సిద్ధార్థ, ఎంపీటీసీలు శ్రీశైలం, మల్లేష్‌గౌడ్, మద్దూరి ఆశోక్‌గౌడ్, అనంతం, పెంటయ్య, హాజీపల్లి ఉప సర్పంచి సుదర్శన్, కొప్పునూరి ప్రవీణ్, కిశోర్, శ్రీధర్, లక్ష్మన్, ధన్‌రాజ్, సాయి, ప్రశాంత్, నర్సింహ్మ, అంజియాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వీర్లపల్లి శంకర్, నాయకులు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**శంషాబాద్ ఏప్రిల్11,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులాలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పి శ్రీదేవి మాట్లాడుతూ...కార్మికులకు లేబర్ కార్డు తప్పకుండా తీసుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.ఏదైనా న్యాయ సంబంధమైన విషయాలపై అవగాహన మరియు ఎటువంటి సమస్యలు వచ్చిన మీకు సహాయం చేయడానికి రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ,పారా లీగల్ వాలంటీర్స్ ముందు ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులకు కంటి పరీక్ష మరియు వైద్య పరీక్ష నిర్వహించి అవసరం అయినవారికి మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎస్సై రాజ్ కుమార్,లేబర్ ఆఫీసర్ వాల్యా నాయక్,మెడికల్ ఇన్‌చార్జ్ డాక్టర్ దివ్య,జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ పార లీగల్ వాలంటీర్స్ బాల్ రెడ్డి,సంజీవ్, శ్రీలత,శంకర్,అంగన్‌వాడీ టీచర్స్,మెడికల్ సిబ్బంది,ఇటుక బటీలలో నిర్వాహకులు రాజు,తదితరులు పాల్గొన్నారు.



సుల్తాన్‌పల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు చుక్కాపూర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**తలకొండపల్లి ఏప్రిల్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనని విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ పేర్కొన్నారు.మండలంలో 32 గ్రామపంచాయతీలు ఉండడంతో మొదటగా చుక్కాపూర్ కేంద్రంగా బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సమావేశానికి చుట్టుపక్కల గ్రామపంచాయతీకి పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,పార్టీ ఇంచార్జీ ఎమ్మెల్సీ రమణ,ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నందన మండలంలోని ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,రైతు కమిటీ మాజీ అధ్యక్షుడు దశరథ్ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు ఉన్నారు.

